E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ | డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 72 (కాంప్లిమెంటరీ కాపీ) 3-2-2024 పేజీలు : 14

Digital Edition

# భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది

బీజేపీ హయాంలోనే దేశం ముందుకు వెళ్తుంది

**భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రధాని**

ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024ని సందర్శించి, భారతదేశంలో ఆటోమొబైల్ పరిశ్రమను ఉద్దేశించి మాట్లాడారు.



## ధరణితో భూములు కోల్పోతే తిరిగి అప్పగిస్తాం

ఇంద్రవెల్లి సభలో డిప్యూటీ సీఎం భట్టి

ధరణి మూలంగా భూములు కోల్పోయిన గోండు గిరిజనులకు తిరిగి ఆ భూములను అప్పగిస్తామని ఇంద్రవెల్లి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పోరాట యోధులు అమరుల, తాడిత పీడితుల ఆలోచనలను ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని ఇటీవల రెండు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కళాకారులకు అందించే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను అందిస్తామని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని ఇంద్రవెల్లి అమరుల స్థూపంగా ప్రమాణం చేశాం.. సభల్లో స్పష్టం చేశామన్నారు.అధికారంలోకి రాగానే ఇదే అమరుల స్తూపం సాక్షిగా నాగోబా దేవాలయం సాక్షిగా అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. నేటి ఇంద్రవల్లి సభ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు.

# కాంగ్రెస్ కనీసం 40 సీట్లు గెలుస్తుందా.?

మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి

కాంగ్రెస్ కు బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా సవాల్



బీజేపీని గద్దె దించాలని, ప్రధాని నరేంద్రమోడీకి అధికారాన్ని దూరం చేయాలని ప్రతిపక్షాలు అన్నీ కలిసి 'ఇండియా కూటమి'ని ఏర్పాటు చేశాయి. అయితే, ఇటీవల కాలంలో కూటమిలో విబేధాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా

ఎవడైనా పడగొడతామంటే చీరి చింతకు కడతాం
పడగొడతామన్న వారిని పండబెట్టి తొక్కుతాం
పడగొడతామన్న వారి పళ్లు రాలగొడతాం
అలాంటి వాళ్లను ఊళ్లో యేపచెట్టుకు కట్టి కోదండం ఎక్కిస్తాం
అలాంటి ఆలోచన వచ్చినోళ్లను ఊర్ల నుంచి తరిమి కొట్టాలి
ఇంద్రవెల్లి సభ వేదికగా బిఆర్ఎస్ నేతలపై రేవంత్ నిప్పులు
ఇచ్చిన హామీల మేరకు అమలుకు కట్టుబడి ఉన్నాం
త్వరలోనే 500 కే గ్యాస్..ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం
పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలని పిలుపు



తమ ప్రభుత్వం రెండుమూడు నెలల్లో కూలిపోతుందని.. పగడొడతామ న్నోళ్లను యాపచెట్టుకు కట్టి ఏలాడదీస్తామని, ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై సిఎం రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ ఏమైంది

ఔటర్ చుట్టూ భూములపై విచారణ ఏదీ

బిఆర్ఎస్ అవినీతిపై విచారణలో కాంగ్రెస్ వెనకడుగు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కేసీఆర్ మీద ఉన్న కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.







## కాంగ్రెస్ సిద్ధాంతాలను విభేదించేవారు వెళ్లినా ఫర్వాలేదు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు

కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉండేవారు తమ పార్టీలో నుంచి వెళ్లిపోయినా తమకు ఎటువంటి ఇబ్బంది లేదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ తాను చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర'లో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో 'డిజిటల్ మీడియా వారియర్స్' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ పతనం, ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వ శర్మ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హిమంత, మిలింద్ దేవరా వంటి వ్యక్తులు కాంగ్రెస్‌కు విడిచిపెట్టాలనుకున్నానని తెలిపారు.

## ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్

ఇచ్చిన హామీల కోసం కేంద్రంవైపు చూపు
కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కల్ల
ప్రాంతీయ పార్టీలతోనే దేశానికి రక్ష
మేడ్చెల్ కృతజ్ఞత సభలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



## తుప్రాన్ రెసిడెనిన్షియల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసిన

- మంత్రి పొన్నం ప్రభాకర్

విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి

సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ నూ కలిసి శుభలేఖను అందజేసిన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు

హైదరాబాద్ గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ ని రాజ్ భవన్లోని ఆమె నివాసంలో కలిసి తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహానికి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాధురి దంపతులు ఆహ్వానించారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గవర్నర్ తమిళసై మా సోదరుడు కుమారుడి వివాహనీకు హాజరుకావాలని కోరుకున్నారు



## మనం ఒక్కటిగానే ఉంటాం

కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మనం ఒక్కటే
దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మాట్లాడితే సహించేది లేదు
ప్రత్యేక దేశం డిమాండ్‌పై మల్లికార్జున్ ఖర్గే స్పష్టం
జార్ఖండ్, ప్రత్యేక దేశంపై లోక్‌సభలో రగడ

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ప్రారంభమైన రెండ్రోజులు సాఫీగా సాగినా శుక్రవారం మాత్రం హాట్ హాట్‌గా నడిచాయి. బుధవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభమైంది.. గురువారం మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంతో ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం మాత్రం ఉభయ సభలు ప్రారంభం కాగానే ఇండియా కూటమి సభ్యులు ఝూర?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ అంశాన్ని లేవనెత్తారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన



**– జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్**

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెద్దరాంచర్ల గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను శుక్రవారం అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ (స్థానిక సంస్థలు)పరిశీలించారు.ఇందులో భాగంగా ఈజీఎస్ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కూలీలను సత్కరించారు.అలాగే కేక్ కట్ చేశారు.అనంతరం బచ్చన్నపేట మండలంలోని అలింపుర్ గ్రామ పంచాయతీలో హరితహారం నర్సరీనిసందర్శించి పనులను పర్యవేక్షించారు.అంతకుముందు కార్యాలయంలోని దస్త్రాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి,జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్,డీఆర్డీవో మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెంబర్తి స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ రాజా త్రివిక్రమ్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

సర్పంచ్ ల పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా పెంబర్తి స్పెషల్ ఆఫీసర్ గా నియమించబడిన ఎంపిడిఓ రాజా త్రివిక్రమ్ ను పెంబర్తి గ్రామానికి చెందిన పలువురు నాయకులు,ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు,ప్యాక్స్ ఛైర్మన్ మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ రవి,మాజీ ఉప సర్పంచ్ రేఖ – రాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు సిద్ధులు,గొలుసుల దుర్గేష్,మాజీ వార్డు సభ్యులు రేపాల కోటేశ్వర్,గొలుసుల దుర్గాచలం, కాంగ్రెస్ నాయకులు అంబాల సంపత్,డి.రామ్,బంగిమఠం నాగ భూషణం,జూకంటి వెంకటయ్య,సంకటి రాజు తదతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



మనోహరాబాద్ 02ఫిబ్రవరి(ప్రజా గొంతుక)

విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని గ్రామ ప్రత్యేకాధికారి,ఏఓ స్రవంతి అన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను ఆమె సందర్శించారు.ఈ ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థుల తల్లిదండ్రులు తయారు చేసిన వివిధ రకాల పోషక విలువలతో కూడిన వంటకాల ప్రదర్శనను పాఠశాల హెచ్ఎం ప్రమోదిని,మండల నోడల్ అధికారి వెంకటస్వామిలు ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన పౌష్టికాహారాలను విద్యార్థులకు అందజేశారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందించే బాధ్యత తల్లిదండ్రులదే అని వారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ప్రభావతిపెంటయ్య,స్థానిక నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సుద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ ను సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి....



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ ను శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు సన్మానించారు. యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్న తర్వాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి గారు, మాడుగుల జడ్పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్ రెడ్డి గారు, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్ గారు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాసా గోపాల్ రెడ్డి గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని వెంకటేశ్వర్లు రెడ్డిగారు, పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువా, పూలమాలతో వైవి గౌడ్ ను ఘనంగా సన్మానించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సర్పంచ్





ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మరియు పాలకవర్గం, కో ఆప్షన్ సభ్యుల ఆధ్వర్యంలో సీసీ రోడ్లు ,గొల్ల కురుమ కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం నిర్మాణాలను ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో 65 లక్షల సిసి రోడ్లు వేసామని.ఎన్నో అభివృద్ధి పనులు చేశామని తెలియజేశారు. మా గ్రామంలోని తాళ్లపల్లి వంశీయులు క్రీడా ప్రాంగణానికి 20 గుంటల భూమిని దానం చేయగా అట్టి భూమిలో క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశామని తెలియజేశారు.. గొల్ల కురుమ కమ్యూనిటీ భవనాన్ని గొల్ల కురుమ పెద్ద మనుషుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కోఆప్షన్ సభ్యులు,గ్రామ పెద్దలు , గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మర్డర్ కేసును చేదించిన జవహర్ నగర్ పోలీసులు, స్పెషల్ టీం

ప్రజాగొంతుక/న్యూస్ జనవరి 02, జవహర్ నగర్ ప్రతినిధి.

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీ అటవీ ప్రాంతంలో జనవరి 28వ తారీఖు నాడు గుర్తు తెలియని వ్యక్తిని చంపి పెట్రోల్ పోసి కాల్చివేసిన సంఘటన, ఈమర్డర్ కేసును చేదించిన జవహర్ పోలీసులు, ఇక ఈమర్డర్ కేస్ విషయంలో జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల మేరకు... గత నెల 28వ తారీఖు నాడు జవహర్ నగర్ వికలాంగుల కాలనీ నుంచి అటవీ ప్రాంతం మీదగా కౌకురు వెళ్తున్న కాప్రా రెవెన్యూ ఆఫీస్ లో ఉద్యోగి అయినటువంటి పూస సత్యనారాయణ మృతదేహాన్ని పూజ చూసి పోలీసులకు సమాచారం అందించడంతో తక్షణం అక్కడ చేరుకున్న జవహర్ పోలీసులు, తక్షణమే మర్డర్ కేస్ నమోదు చేసి డాగ్ స్పోర్ట్స్, టీం సహాయంతో ఇటువంటి ఆధారం లభించకపోయినా అత్యధిక టెక్నాలజీతో దర్యాప్తు మొదలుపెట్టి నిందితులను మరియు చనిపోయిన వ్యక్తిని గుర్తించగలిగామని, మృతి చెందిన వ్యక్తి పేరు సందిని స్వామి, వృత్తి రిత్య డ్రైవర్, మత్తు స్వామి, కాలనీ జవహర్ నగర్, మృతుని భార్య కావ్య, ఎదురుగా ఉన్న ఇంటి వ్యక్తి ప్రవీణ్ కుమార్ తో వివాహేతర సంబంధం కొనసాగించడంతో అనుమానం వచ్చిన భర్త ప్రశ్నించగా, భర్తను అడ్డు తొలగించాలని ఉద్దేశంతో, భర్తను ఇంటి దగ్గర నుండి దూరంగా తీసుకెళ్లి ప్రియుడి సహాయంతో చంపి, జోహార్ నగర్ అడవి ప్రాంతంలో పెట్రోల్ పోసి తగలబెట్టారని, ఈమర్డర్ తో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులను ఉన్నత అధికారుల ఆదేశం మేరకు అదుపులో తీసుకొని రిమాండ్కు తరలించమని తెలిపారు, ఈ మర్డర్ కేస్ చేదించడానికి జవహర్ నగర్ పోలీసులకు సహకరించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుకి, డిసిపి, ఏసిపి, జవహర్ నగర్ పోలీసులకు, ధన్యవాదాలు తెలిపారు జవహర్ పోలీస్ స్టేషన్ సిఐ సీతారాం.




# బిజెపి ఆధ్వర్యంలో డిగ్రీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు

ప్రజా గొంతుక న్యూస్/నర్మెట్ట:



బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ సహకారంతో నర్మెట్ట చౌరస్తాలో ఉమ్మడి ఖమ్మం,వరంగల్,నల్లగొండ ఎమ్మెల్సీ స్థానాలలో గల డిగ్రీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మండల అధ్యక్షులు ధరవత్ రాజు నాయక్ మాట్లాడుతూ....సహజంలో విద్యావంతులకు సమాజం పట్ల ఎక్కువ బాధ్యత ఉంటుందని,కావున ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్లగొండ బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పాల్గొనడానికి ఓటరుగా నమోదు అవ్వాలని అన్నారు.ఒక మేధావి,విద్యావంతుని మౌనం సమాజంలో అనేక దుర్మార్గాలకు దారితీస్తుంది,కాబట్టి తక్షణమే మౌనం వహించకుండా ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.గత ఎలక్షన్లో ఓటు నమోదు చేసుకున్నవారు మరియు 2020 నవంబర్ లోపు డిగ్రీ మరియు డిగ్రీ సమానమైన డిప్లమా పూర్తి చేసుకున్న వారు ఈ నెల 6 వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా కానీ లేక ఫామ్ 18 ద్వారా కానీ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.కొందరు ఎమ్మెల్సీలు శాసన సభ్యుల ద్వారా ఎన్నికవుతారు మరికొందరు గవర్నర్ కోటాలో ఎన్నికవుతారు.ఇంకొందరు స్థానిక సంస్థల ద్వారా ఎన్నికవుతారు కానీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని మాత్రం పట్టబద్రులు మాత్రమే ఎన్నుకుంటారు.కాబట్టి మనకు అంది వచ్చిన గొప్ప అవకాశాన్ని తక్షణమే ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కొన్నే రాజు,మండల కార్యదర్శి సిద్ధులు,దళిత మోర్చా మండల అధ్యక్షులు బుచ్చుల కొమురెల్లి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోపాల చారి,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకన్ రంజిత్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీనివాస్,నర్మెట్ట బూత్ అధ్యక్షులు ముదికొండ ప్రభాకర్,శివ,కిషన్ మహేష్,డిగ్రీ పట్టభద్రులు,తదితరులు పాల్గొన్నారు.

# గుప్పుమంటున్న గుడుంబా

తండాల్లో గుట్టుగా నాటసారా తయారీ,

నామమాత్రంగా తనిఖీలు,

అధికారుల నిఘ కరువు,

ఖానాపురం ఫిబ్రవరి2( ప్రజా గొంతుక )



గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో గిరిజన తండాల్లో గుడుంబా తయారి గుప్పమ్మంటుంది .గత కొన్ని నెలలుగా సద్దుమణిగిన తయారీ తిరిగి మళ్లీ తండాలో పుంజుకుంటుంది. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు నామం మాత్రం తనిఖీలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తయారుచేసి నేరుగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు తరలి పోతున్నట్లు సమాచారం. గుడుంబా పై నిషేధం అమల్లో ఉన్న కొన్ని చోట్ల తయారు చేస్తూ విక్కయించడం గమనార్ధం.ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గుడుంబా సేహించడం ప్రాణాపాయం కావడంతో ప్రభుత్వం గుడుంబా తయారీ పై నిషేధం విధించింది.అయితే పలు తండాల్లో ఇంకా నాటు సారా గుట్టుగా తయారు చేస్తూవిక్రయాలు చేపడుతున్నట్టు సమాచారం. మండలంలోని పలు మారుమూల తండాలో నాటసార తయారు చేస్తున్నట్లు సమాచారం. వాటిని జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాలకు తరలిస్తూ విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం .తక్కువ ధరకు లభించే నాటసారా (గుడుంబా)వైపు ఎక్కువమంది మొగ్గుచూపుతున్నారు. దాంతో పల్లెల్లో అటు పట్టణాల ప్రాంతాల్లో నాటు సారా అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మత్తు పదార్థాలతో గుడుంబా తయారు చేస్తూదందా కొనసాగిస్తున్నారని సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనిఖీలు చేపట్టే గుడుంబా తయారు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఏసీపీ ఆదేశాల మేరకు పేకాట స్థావరాలపై రైడ్....?

**12 మంది అరెస్ట్ మరి కొంత మంది పరారీలో....?**

**2 60,320 రూపాయలు నగదు సెల్ ఫోన్ లు స్వాధీనం**


**ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :**

గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు,గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ సుగుణాకర్, రామగుండం ఎస్సై వెంకటేష్ ,గోదావరిఖని టూ టౌన్ ఎస్సై మధుసూదన్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందితో నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల గ్రామంలో కొందరు వ్యక్తులు రహస్యంగా డబ్బులు పందెం పెట్టుకుని మూడు ముక్కల పేకాట ఆడుతున్నారు,అనే విశ్వసనీయ సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేయగా అందులో 12 జూదరులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.అందులో కళ్యాణి హనుమంతరావు,సందిళ్ల తిరుపతి,గుంపల నాగరాజు,జనగామ బుచ్చిబాబు,శ్రీ రామోజు జగదీశ్వర చారి,భూమ్మతుల శంకర్,సాదుల సదానందం,బాసినేని సత్యనారాయణ రావు,బాసినేని రవీందర్రావు,చిలుముల నాగరాజు,ఎస్కె గోరె,తీగల రమేష్,అరెస్ట్ చేయగా



మరి కొంత మంది వ్యక్తులు పారిపోవడం జరిగింది. పట్టుకున్న వారి వద్ద నుండి 10 సెల్ ఫోన్లు,3 కార్లు,3 బైకులు 2,60,320/-నగదు, పేక ముక్కలు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడనైనది,అసాంఘిక మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడే వారిపై నిఘా ఉంచబడును మరియు వారిపై కఠిన చర్యలు తీసుకొన బడును అన్ని అన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా వైవిగౌడ్ నియామకం



**ఫిబ్రవరి 2 ( కల్వకుర్తి ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)**

రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి శుక్రవారం వెంకటేశ్వర్లు గౌడ్ నియామక మాత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సి డబ్ల్యు సి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ పీసీసీ కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాణాలు ఎంతో విలువైనవి






**శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ శాఖ ఏసిపి కె. చంద్రశేఖర్ రెడ్డి**
**రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా నిరుపేద గ్రామీణులకు ఉచితంగా హెల్మెట్ల పంపిణీ**
**షాద్ నగర్ పట్టణ శివారు ఎలికట్ట చౌరస్తాలో కార్యక్రమం**
**ఆదాని కనెక్స్ డాటా సెంటర్ సౌజన్యంతో “వేగ హెల్మెట్ల” పంపిణీ హెల్మెట్ ధరించిన వాహనదారులకు పోలీసుల గులాబీలు, చాక్లెట్ల పంపిణీ హాజరైన ఎంవిఐ బాలు నాయక్, ఆదాని గ్రూప్ ప్రతినిధి రందన్ కుమార్**

**షాద్ నగర్ : ఫిబ్రవరి 2**
**ప్రజా గొంతుక ప్రతినిధి :**

ప్రతి వ్యక్తి ప్రాణం ఎంతో విలువైనది కావడం వల్ల ట్రాఫిక్ నియమాలను తూచ తప్పకుండా పాటించి తమ ప్రాణాలను జాగ్రత్తగా చూసుకోవాలని శంషాబాద్ డివిజన్ ట్రాఫిక్ శాఖ ఏసిపి కె. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులో స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ నేతృత్వంలో నిరుపేద గ్రామీణులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఆదాని కనెక్స్ డాటా సెంటర్ సౌజన్యంతో “వేగ హెల్మెట్ల” పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్, ఆదాని కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ రంధన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి కె. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ ద్విచక్రవాహనాలను నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. గత ఏడాది జరిగిన ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలలో రోడ్డు సేఫ్టీ పాటించకుండా హెల్మెట్ లేని కారణంగా 50 శాతం మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని మీడియాకు వివరించారు. అదేవిధంగా ముఖ్యంగా రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయడం నిబంధనలకు వ్యతిరేకమని అన్నారు. అదేవి ధంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా ప్రతిరోజు శంషాబాద్ నుండి షాద్ నగర్ వరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. అదేవిధంగా సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ఉచితంగా హెల్మెట్లు అందించిన ఆదాని గ్రూప్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద ఎత్తున 100 మందికి ఉచితంగా నాణ్యమైన హెల్మెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు అభినందనలు తెలిపారు. స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వినుత్న కార్యక్రమాలతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్టు చెప్పారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తున్న వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తరఫున గులాబీ పువ్వులు, చాక్లెట్లను ఇచ్చి అభినందించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులను ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యవంతం చేయడమే కాకుండా వారు కచ్చితంగా నిబంధనలు పాటించే విధంగా సహకరిస్తున్న సిబ్బందికి, మీడియాకు ఎస్సై రవీందర్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు..

# బిఎంఎస్ కార్ టాక్సీ స్టాండ్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా కే రాజు ఉపాధ్యక్షులుగా ఎండి ఇబ్రహీం కే బాబు ఏకగ్రీవ ఎన్నిక**

**ముఖ్యఅతిథిగా బిఎంఎస్ యూనియన్ అధ్యక్షులు నందకిషోర్ గుప్తా**



**శంషాబాద్ : ప్రజా గొంతుక ప్రతినిధి**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్, బిఎంఎస్ యూనియన్ అధ్యక్షులు నందకిశోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి ఆధ్వర్యంలో శుక్రవారం కమిటీ సభ్యులందరూ పాల్గొని సమావేశము లో శంషాబాద్ బి.ఎం.ఎస్ కార్ టాక్స్ స్టాండ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా,అధ్యక్షులుగా కే రాజు ఉపాధ్యక్షులుగా ఎండి ఇబ్రహీం కే బాబు ఏకగ్రీవ ఎన్నిక ఇవ్వడం జరిగినది.కార్యదర్శి ఎన్ . శ్రీనివాస్ గౌడ్,ఉప కార్యదర్శి గా యు .గిరి

క్యాషియర్గా ఎం . బాలరాజ్,విజయ్ఆర్గనైజర్గ గా, కె. రాజు పి. లక్ష్మణ్ ఆర్. సురేష్ బీ . దస్తగిరి,సలహాదారులు, ఈశ్వరయ్య,అంజయ్య,జి.కుమార్, ఏకగ్రీవంగా శంషాబాద్ బీఎంఎస్ కార్ టాక్సీ స్టాండ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందని తెలియజేశారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వారు కమిటీ సభ్యులుగా ఎన్నికైనందుకు బి.ఎన్.ఎస్ బిఎంఎస్ యూనియన్ అధ్యక్షులు నందకిషోర్ కు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నాము.



# తెలంగాణ ఉద్యమ సారథి ప్రొఫెసర్ కోదండరాం పై కుట్రలను ఖండించండి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 2. వలిగొండ. ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ సారథి ప్రొఫెసర్ కోదండరాం పై.కుట్రలను ఖండించాలని. శుక్రవారం ఉద్యమకారుల ఫోరంఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు. సంగిశెట్టి క్రిస్టఫర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి సబండ వర్గాలను ఒకే తాటిపై తీసుకువచ్చి జేఏసీ అధ్యక్షుడుగా కొనసాగిన కోదండరాంకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి ఎమ్మెల్సీ గా ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని కానీ కుట్ర చేసి ప్రమాణ స్వీకారం చేయకుండా అడ్డుకోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ప్రజాస్వామిక వాదులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు ఇలాంటి వాటిని ఖండించాలని ఉద్యమకారుల ఫోరం తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోడిగే.



సుదర్శన్ మహిళా మండల అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ. ప్రధాన కార్యదర్శి ఐటిపాముల పుష్ప మల్లం వెంకటేశం మంటి రమేష్ మంటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర శాసన మండలిచైర్మన్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ల ఫోరం వర్ర వెంకటరెడ్డి గంగా భవాని



**ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం**

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో వారి జన్మదినం సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డికి హృదయపూర్వక హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ నల్లగొండ జిల్లా కౌన్సిలర్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి గంగాభవాని పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలి

## - ఎం.ఎస్.ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మాదిగ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ మాదిగలకు కేటాయించాలని ఎం.ఎస్.ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మాదిగ అన్నారు.శుక్రవారం నాడు అచ్చంపేట పట్టణంలో బాబు జగ్జివన్ రాం భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బుక్కపురం మహేష్ మాదిగ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానము కాంగ్రెస్ పార్టీ, అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా జనాభా కలిగిన మాదిగలకె ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా మాదిగ అభ్యర్థులే విజయం సాధించార. కావున త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించాలని మాదిగల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని అయన డిమాండ్ చేశారు.

చట్టసభల్లో మాదిగలకు ప్రాతినిధ్యం తగ్గేలా కాంగ్రెస్ కుట్రాచేస్తుంది. ఈ కుట్రలో మల్లు భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి, ఢిల్లీలో కొప్పుల రాజు అలాగే మల్లికార్జున్ ఖర్గే లు పాల్పడుతున్నారు. అందుకు సాక్ష్యంగా వర్ధన్నపేట, చొప్పదండి,చెన్నూరు,సత్తుపల్లి స్థానాలలో మాదిగలకు కాంగ్రెస్ చేసిన అన్యాయంతో పాటు నిన్న ఎమ్మెల్సీ ఎంపికలో జరిగిన మోసంతో అది రుజువైంది. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల సంఖ్య చట్టసభలలో తగ్గించడానికి కుట్రలు జరుగుతున్నాయి.మాదిగల జనాభా



అత్యధికంగా ఉన్న స్థానాలైన సత్తుపల్లి , వర్ధన్నపేట, చొప్పదండి, చెన్నూరు నియోజకవర్గాల్లో సీట్లను మాలలకు కేటాయించి మాదిగలకు అన్యాయం చేశారు. కడియం శ్రీహరి స్థానంలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానం మాదిగలకు ఇవ్వకుండా ఇతరులకు ఇచ్చారు. శాసనమండలిలో 40 మంది సభ్యులు ఉంటే మాదిగలు ఒక్కరు కూడా లేరని అయన గుర్తు చేశారు. శాసన మండలిలో 2 స్థానాలు ( ఒకటి ఓ.సి మరొకటి ఓ.సి) ఖాళీ అయితే ఓసి లది, ఓసిలకు ఇచ్చి , ఎస్సీలది మాత్రం మాదిగలకు ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఇంత అన్యాయం చేస్తుంటే మాదిగలు కాంగ్రెస్ ను ఎలా నమ్ముతారని అయన అన్నారు. కావున నాగర్ కర్నూలు పార్లమెంట్ లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల వేరే వ్యక్తులకు ఇస్తే ఓడగొడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఏడెల్లి ఆంజనేయులు, గుద్దటి ప్రవీణ్, చంటి, రాజు, మల్లేష్, అనిల్ అజాయ్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమకారుల ఫోరం

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 2 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి**



వలిగొండ నూతన ఎస్సైగా వచ్చిన.. డి.మహేం దర్ ను. శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సుదర్శన్ మండల మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ. కార్యదర్శి హైట్ పాముల పుష్ప. మహిళా కమిటీ గౌరవ సలహాదారు. శీలం ఇందిర. మల్లం వెంకటేశం మంటి రమేష్ మంటి లింగస్వామి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఎస్సై బి సతీష్ చేతుల మీదుగా గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

శుక్రవారం నాడు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో అపరమేధావిగా గుర్తింపు పొందిన గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఎస్సై బి సతీష్ చేతుల మీదుగా శాలువాతో సన్మానం జరిగింది ఎస్సై మాట్లాడుతూ దివ్యమూర్తి చిన్నప్పటినుండి కష్టపడి బాగా చదివి ఎన్నో అవార్డులను కైవసం చేసుకుని ఎన్నో చానల్స్ లో ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ, ఎన్నో పాఠశాలల్లో, కాలేజీలలో ప్రసంగాలు ఇస్తున్నాడని ఆ విధంగా ముందుకు వెళ్లడం తనకు సంతోషంగా ఉందన్నారు దివ్యమూర్తి ఉన్న మండలంలో ఎస్ఐగా ఉండడం తనకు సంతోషంగా ఉందన్నారు దివ్యమూర్తి భవిష్యత్తులో ఎన్నో విజయాలను అధిరోహించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాసరావు,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు, అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం జాతీయ అధ్యక్షుడు సిద్దెల గురునాథం, ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, కోశాధికారి బొడ్డు బాబురావు, గౌరవ సలహాదారులు కొమ్ము సద్గున్ తదితరులు పాల్గొన్నారు



## కృష్ణవేణి పాఠశాలలో అంధుల పాటల కార్యక్రమం





ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ హాలియా మున్సిపాలిటీ

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కృష్ణవేణి హైస్కూల్ లో హైదరాబాద్ కు చెందిన ఇట్రాడ్ సోచ్ సంస్థ వారి ఆధ్వర్యంలో అంధుల పాటల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అంధులు పాడిన పాటలు అద్భుతం గా విద్యార్థులను అలరించాయి ఈ కార్యక్రమంలో పాటశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమే ప్రతిభకు ఏ వైకల్యం అడ్డురాదని సూచించారు విద్యార్దులు అందరూ ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాక్షించారు ఈ కార్యక్రమములో ఉపాధ్యాయుని ఉపాద్యాయులు విద్యార్థుల యొక్క తల్లి తండ్రులు పాల్గొన్నారు

## మద్నూర్ ప్రదాన రోడ్డు పనులు మరమ్మత్తుల ప్రారంభం



( ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 2)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజవర్గంలో ని మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్దా గురువారం సాయంత్రం నుంచీ డాంబర్ రోడ్డుతో మరమ్మత్తుల పనులు చేపటారు. చాల సంవత్సరాలు నుండీ గ్రామ ప్రదాన రోడ్డు కంకర తెలి గుంతలు మయంగా మారడంతో వాహనదారులు, గ్రామ ప్రజాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకున్నా మన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టడం చాల సంతోషం అని గ్రామస్తులు, వాహనదారులు, వ్యాపారస్తులు మరియు మద్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తమ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమములో మద్నూర్ మాజీ సర్పంచ్ దరాస్ సాయిలు, మద్నూర్ ఎంపీటీసీ కుశాల్ రచ్చావర్, మద్నూర్ నాయకులు రమేష్ వట్నాల్ వార్, శంకర్ చౌలావార్, రవి తైదల్వార్,సచిన్, బాలు మద్నూర్ ప్రదాన రోడ్డు మరమ్మత్తుల పనులుప్రారంభం మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్దా గురువారం సాయంత్రం నుంచీ డాంబర్ రోడ్డుతో మరమ్మత్తుల పనులు చేపటారు. చాల సంవత్సరాలు నుండీ గ్రామ ప్రదాన రోడ్డు కంకర తెలి గుంతలు మయంగా మారడంతో వాహనదారులు, గ్రామ ప్రజాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకున్నా మనజుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టడం చాల సంతోషం అని గ్రామస్తులు, వాహనదారులు, వ్యాపారస్తులు మరియు మద్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తమ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమములో మద్నూర్ మాజీ సర్పంచ్ దరాస్ సాయిలు,మద్నూర్ ఎంపీటీసీ కుశాల్ రచ్చావర్ , మద్నూర్ నాయకులు రమేష్ వట్నాల్ వార్, శంకర్ చౌలావార్, రవి తైదల్వార్, సచిన్, బాలు,అనిల్, పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ యువ మోర్చా బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 2 )

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నూతనంగా విచ్చేసిన జగడం నరేష్ సిఐ కి మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ యువమోర్చా బిజెపి నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి చిన్న సత్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జైరాబాద్ పార్లమెంటు యువ నాయకుడు శెట్టిపల్లి విష్ణు, మండల ఉప అధ్యక్షులు దన్నూర్ విట్ఠల్, సీతారాంపల్లి బూత్ అధ్యక్షులు దత్తు రెడ్డి, పెద్దదడిగి బూత్ అధ్యక్షులు పిరాజి, రాజాపూర్ బూత్ అధ్యక్షులు చంద్రపాల్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు మొగులుగొండ, బిజెపి మండల ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, రాము, గుండె నెమలి తుకారం, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్పూర్తితో మొక్కలు నాటాలి

లిటీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ శ్రీనివాస్

శంషాబాద్ :ప్రజా గొంతుక ప్రతినిధి



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో కే నారాయణ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో టీఎస్ఎస్ఓ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ..... సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థులో ఉంటుందని అన్నారు. యువతి, యువకులు సామాజిక స్పృహను అలవార్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యం మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కే నారాయణ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ కేశవ్ నారాయణ . రాజు. టీఎస్ఎస్ఓ నార్సింగి కమిటీ సభ్యులు. రాము. సుజిత్ కుమార్. శైలజ. కృష్ణవేణి. లత. శిరీష .ఐశ్వర్య. మమత. స్వర్ణలత. శిరీష. జయరాజ్, పాల్గొన్నారు.

## ట్రైం పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు





ప్రజాగొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ హాలియా

మున్సిపాలిటీనల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలోస్థానిక ట్రైం పాఠశాలలో అగ్నిప్రమాదాలను ఎలా నివారించవచ్చుఅనే అంశం పై హాలియాలోని ఫైర్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కలిగేలా కొన్ని ప్రయోగాలు చేసి అందరికీఅర్థమయ్యేలా వివరించారు.వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచు కొని అన్ని ప్రమాదాలకు గురికాకుండా అగ్నిని ఎలా ఆపాలో వివరంగా చెప్పారు. వారు చేసిన ప్రయోగాలు విద్యార్థులను ఎంతోఅలరించాయి. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఎస్ ఐ జానయ్య పాల్గొనడం జరిగింది.వారు ఎన్నో విషయాలు విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి పిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి మరియు ఉపాధ్యాయినీఉపాధ్యాయులు ద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్నివిజయ వంత చేశారు.

## టీ టి ఎస్ అంతర్గాం ప్రజల ఆదరభిమానాలు మరువలేనివి



-సర్పంచ్ కుర్ర వెంకటమ్మ నూకరాజు

ప్రజా గొంతుక/రామగుండం ప్రతినిధి

టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ కుర్ర వెంకటమ్మ నూకరాజు సర్పంచ్ పదవి కాలం ముగిసిన సందర్భంగా ప్రధాన అంతర్గం చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది సర్పంచ్ వెంకటమ్మను అభినందిస్తూ పలువురు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన జిల్లా ఉపాధ్యక్షులు ఎండి వెల్లి రవికుమార్, ఆర్ శోభన్ బాబు, పూదరి సత్తయ్య గౌడ్, ఎం నాగమయ్య, సాధనాల మోహన్రావు, గద్దల లింగస్వామి, పెంటకోట ఆనంద్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డి పల్లిలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాలు ప్రారంభం





-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం,ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తా,చెరువులు నింపి ఆయకట్టు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రులకు వివరించానని జనగామ ఎమ్మెల్యే

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం

జనగామ నియోజకవర్గం బచ్చన్న పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు..ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ముందుగా బాల వికాస వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. అదే విధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే పల్లా ఓపెన్ జిమ్ సామాగ్రాన్ని అందచేశారు..అందులో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఓఎన్ జిమ్ ను ప్రారంభించారు.నాకు నాగిరెడ్డి పల్లి నుంచి మంచి మెజారిటీ ఇచ్చారు.. మీకు నా పాదాభివందనాలు తెలియచేస్తున్న.ఎమ్మెల్యే గా మీరు నన్ను ఆశీర్వాదించారు.



నియోజకవర్గానికి పనిచేయాల్సిన బాధ్యతనాకుఉంటుంది.ప్రభుత్వంకు ఏ అభివృద్ధి పనులు ఖచ్చితంగా బారాబార్ అడుగుదాం..ముందు రెక్వెస్ట్ చేస్తాం.వినకపోతే పోరాటం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బి.నాగజ్యోతి, జనగామ జిల్లా మాజీ రైతు బంధు చైర్మన్ రమణారెడ్డి, మండల మాజీ రైతుబంధు చైర్మన్ చల్లాశ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ తాసిరెడ్డి భవాని శశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బందిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎనలేనిది

**ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్**

తొర్రూరు ఫిబ్రవరి 02 (ప్రజా గొంతుక )

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని సర్పంచులతోపాటు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు అందరి సమిష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడిందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జడ్పీ ఫ్లోర్ లీడర్ తొర్రూరు జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,తహసిల్దార్ వినోద్ కుమార్,ఎంపీడీవో సింగారపు కుమార్ లు అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీవో గౌస్ పాషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు మండల అధికారుల సహాయ సహకారాలతో గ్రామాలను కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడం సాధ్యమైందని అన్నారు. అధికారులతో పాటు ఎంపీపీ జడ్పిటిసిల సహకారాలు కూడా ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీసుకువచ్చిన నిధులతో రాష్ట్రంలోనే రెండవ నియోజకవర్గంగా అభివృద్ధిలో ముందు ఉంచుకోవడమే కాకుండా అత్యధికంగా ఉత్తమ గ్రామపంచాయతీల అవార్డులు కూడా దక్కించుకున్నామని అన్నారు. అనంతరం ఎంపీపీ జడ్పీటీసీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కల్వకుంట్ల చంద్రశేఖర రావు కృషితోనే తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి ప్రతి తండాకు రోడ్లు వేయడమే కాకుండా అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యపడుతుందని ఎక్కువగా గ్రామాలపైనే దృష్టి పెట్టడంతో పాటు అనేక ప్రజాకర్షణ పథకాలను ప్రవేశపెట్టి రెండు టర్మలు ఏకధాటిగా అధికారంలో ఉన్నామని... మాజీ




ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు ఎల్లవేళలా మనం రుణపడి ఉండాలని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ లకు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో మండల కో ఆప్షన్ ఎండి అంకుష్,మండల వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య,సర్పంచులు, ఎంపీటీసీలు,కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడిజిల్లాలోని మేజర్లకు నీటిని విడుదల చేయాలి సీపీఎం

ప్రజాగొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో గల ఉమ్మడి జిల్లాలోని మేజర్లకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూరేపల్లి మేజర్ కింద బోర్లు బావుల కింద రైతులు సాగు చేసిన పొలాలను సందర్శించి అనంతరం వారు మాట్లాడారు.పొలాలు అన్ని నీళ్లు లేక బీటలు వారి ఎండిపోతున్నాయని, బోర్లు బావులు అడుగంటి పోతున్నాయని, వాగులలో చుక్క నీరు లేక మూగజీవాలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాయని వారన్నారు.సాగు చేసిన కొద్దిపాటి పంటలను కాపాడుకోవడం కోసం మేజర్ల కు నీటిని విడుదల చేయాలని వారు కోరారు.ఇళ్లల్లో బోర్లు కూడా ఇంకిపోయే ప్రమాదంలో ఉన్నాయని, గ్రామాలలో తాగునీటి సమస్య కూడా తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని, నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి గ్రౌండ్ వాటర్ ను పెంచి మూగజీవాలను కాపాడాలని వారు కోరారు.అందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్ మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ ప్రాంత రైతుల కోసం,ప్రజల తాగునీటి అవసరాల కోసం, చెరువులు నింపడానికి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నీటిని విడుదల చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.ప్రాజెక్టుమొదటి భాగం లో ఉన్న మేజర్ లకు ఉమ్మడి



నల్లగొండ జిల్లాకు కాదని ఖమ్మం కు తరలిపోతుంటే మంత్రులు చోద్యం చూడడం సరైనది కాదని నీటిని విడుదల చేయించి రైతులను ప్రజలను కాపాడాలని వారు కోరారు,లేకుంటే రైతులతో పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారి సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు దుండిగల చిన్న నరసింహ,మోసంగి మల్సూరు,బొమ్మి శెట్టి చిన్న ఎల్లయ్య, ఎలమంద,బొమ్మిశెట్టి శివ,రావుల గంగయ్య, బక్కయ్య,వనం వెంకటేశ్వర్లు మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎళ్ళగిరి మాజీసర్పంచ్ కు వీడ్కోలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం ఎళ్ళగిరి మాజీ గ్రామ సర్పంచ్ రెక్కల ఇందిర సత్తి రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ సాయిరెడ్డి బుచ్చి రెడ్డి మరియు మాజీ వార్డ్ సభ్యులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మాజీసర్పంచ్ ఇందిర సత్తి రెడ్డి మాట్లాడుతూ ఏళ్ళగిరి ప్రజలు నాపై నమ్మకంతో గెలిపించి సర్పంచ్ ను చేయడం జరిగినది.గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నా శక్తి కొద్ది గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భావని వార్డ్ సభ్యులు కొలుకులపల్లి రవితేజ రెక్కల సుహాసిని కందకట్ల యాదిరెడ్డి కొత్త సంతోష సామపద్మ మారగొని పద్మ మారగొనిలక్ష్మీబాయి రెక్కల జంగారెడ్డి భాస్కర్ రెడ్డి బాలకృష్ణ రెడ్డి కందకట్ల వెంకట్ రెడ్డి రెక్కలగోపాల్ రెడ్డి కొత్త పర్వతాలు సురుకంటి నాగరాజు రెడ్డి నోముల రాం రెడ్డి బాలగొని నర్సమ్మ జెరిపోతుల సుగుణమ్మ మేకల పద్మ గుడ్డేటిమల్లేశ్ కొత్తశ్రీశైలం మేకలరాజుమారగొనిఅశోక్ మారగొని జంగయ్య దేవేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీపాద స్మారక జిపిఎల్-1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు దుద్దిళ్ల శ్రీను బాబు




ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

ఈ రోజు కాటారం మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న శ్రీపాద స్మారక ఐదు మండలాల స్థాయి జిపిఎల్ -1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగ పాల్గొని టోర్నమెంట్ నీ ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో శ్రీను బాబు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది కావున అందరూ సాధ్యమైనంత వరకు ఈ క్రీడలో అయిన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్య వంతంగా జీవించ వచ్చి అని తెలిపారు,యువకులు కేవలం చదువుతూనే కాకుండా క్రీడా రంగం లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందని అలాగే యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగం లో ముందుకు వెళ్ళాలని కోరారు.

## జనరల్ హాస్పిటల్ సందర్శించిన ఎమ్మెల్యే. విద్య వైద్యం పై పెద్దపీట



ప్రజా గొంతుక ప్రతినిధి మహబూబ్నగర్

విద్య వైద్యం పై మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టి సారించారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మధ్యాహ్నం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ఆసుపత్రి అభివృద్ధి కి పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని 3వ బ్లాక్ ను క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది కి పలు సూచనలు చేసారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలి అని, రోగులకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కి సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, డాక్టర్ రేఖ, డాక్టర్ స్వేత, డాక్టర్ మౌనిక, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండలంను ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో ఉండాలి...

– తహసిల్దార్ బి.యాకన్న

ప్రజా గొంతుక ఓదెల :



ఓదెల శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో ఓదెల మండలంలోని ఆరు హైస్కూల్ లలో గల 120 మంది పదవ తరగతి విద్యార్థులకు మార్చి 18వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయుటకై ప్రేరణ తరగతులను ఏర్పాటు చేయనైనది ఈ ప్రేరణ తరగతులు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీడీవో హాజరైనారు విద్యార్థులకు ప్రేరణ తరగతులను సిహెచ్. ఆగయ్య హెచ్ఎం మరియు ఎస్.పురుషోత్తం హెచ్ఎం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్వో యాకన్న మాట్లాడుతూ,,ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళికా బద్ధంగా చదివినప్పుడు ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవకాశముందన్నారు. పదో తరగతి చదివే పిల్లల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోందని, వారు రెగ్యులర్ గా తరగతులకు హాజరై, విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు అపారమైన బోధనానుభవం,విషయ పరిజ్ఞానమున్న అధ్యాపకులచే విద్యాబోధన చేయిస్తున్నామని,విద్యార్థులు అందరూ పరీక్షలు బాగా రాయాలని 10 జీపీఏ సాధించాలని మరియు పెద్దపల్లి జిల్లాలో ఓదెలను ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు అదేవిధంగా ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ,, విద్యార్థులు అందరూ 100% ఉత్తీర్ణ పొందాలని కోరారు ఓదెల మండల ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ,,విద్యార్థులందరూ ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు విద్యార్థులు వేకప్ కాల్స్ కు స్పందించాలన్నారు ఈ కార్యక్రమంలో వై.రమేష్ ఎంఎన్ఓ జడ్.పి.హెచ్.ఎస్ ఓదెల హెచ్ఎం వి.పద్మ పోత్కపెల్లి హెచ్ఎం బి. సాంబయ్య కొలనూరు హెచ్ఎం ఎన్.ఏసుదాసు గుంపుల హెచ్ఎం.సిహెచ్ నిర్మల మరియు కేజీబీవీ ఉపాధ్యాయిని అష్రఫ్ జహానా మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్టేషన్ బోనకల్ ప్రత్యేక పంచాయతీ కోసం డిపిఓ కు వినతి పత్రం.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి

బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామపంచాయతీ పరిధిలోని 11,12 వార్డు, బోనకల్ మండల కేంద్రంలోని బోనకల్ గ్రామపంచాయతీ 11,12 వార్డులలో నివసిస్తున్న వారు తమ ప్రాంతాన్ని ఆయా గ్రామ పంచాయతీల నుండి విడదీసి స్టేషన్ బోనకల్ గా నామకరణం చేసి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం ఖమ్మంజిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారికి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఇక్కడ నివసిస్తున్న ప్రజలు ఆయా పంచాయతీకి రెండు కిలోమీటర్ల దూరం ఉండటం వలన రేషన్ బియ్యం,పంచాయతీ కార్యాలయంలో ని పనులకు వెళ్లవలసి వచ్చినప్పుడు పలు ఇబ్బందులు పడుతున్నామని, సంక్షేమ పథకాలలో అభివృద్ధిలో కూడా ఇక్కడ వారికి అన్యాయం జరుగుతుందని,అందువలన తమ ప్రాంతాన్ని ప్రత్యేక పంచాయతీగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబాల, కరుణాకర్ జిల్లా నాయకులు పాలడుగు కృష్ణ ప్రసాద్ తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, టీఆరెస్ నాయకులు గంగూరి రాఘవరావు,కాంగ్రెస్ నాయకులు పర్సనబోయిన వీరభద్రం ,సిపిఎం నాయకులు మచ్చ గురువయ్య,స్థానికులు కోలా వెంకటేశ్వర్లు,(కొండ) రాయపూడి శ్రీనివాసరావు, మందూరి వెంకన్న, అంబటి సంపత్ కుమార్, జిడుగు శ్రీనివాసరావు బొమ్మ కంటి కొండలు,బొమ్మకంటి నరసింహ రావు, తాటి వీరభద్రం ఎండి నవీద్ భాష ,నున్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారు



ప్రజా గొంతుక ఫిబ్రవరి 2 దేవరకొండ జిల్లా నల్గొండ

-అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదు?

-వృద్ధులకు, వికలాంగులకు ఫించన్ 4 వేలకు పెంచలేదు. 2వేల ఫింఛన్‌ను కూడా సమయానికి ఇవ్వడం లేదు.

-ఎన్నికల హామీలను తప్పించుకోవడానికి అసలు అప్పును రెట్టింపు చేసి గ్లెబెల్స్ ప్రచారం చేస్తున్నారు. -నర్సింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ అపాయింట్‌మెంట్ మాత్రమే ఇచ్చింది.

మరి ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఎందుకివ్వలేదో జవాబు చెప్పాలి.

-రైతుబంధు, పింఛన్, రుణమాఫీ, కరెంట్, ఉద్యోగాలు, వడ్లకు బోనస్.. అన్ని హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలి. కాంగ్రెస్ 420 హామీలపై గ్రామాల్లో, తండాల్లో చర్చకు పెట్టండి.

-కార్యకర్తలందరూ కష్టపడండి.. ఎంపీ సీటు మనదే. -స్థానిక ఎన్నికల్లో కష్టపడి పోరాడి సత్తా చూపిద్దాం. -తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీనే. కాంగ్రెస్, బీజేపీలు వాటి స్వార్థం కోసమే పనిచేస్తాయి. బీఆర్ఎస్ తెలంగాణ ప్రయోజనాల కోసమే పోరాడుతుంది. -మనం భయపడాల్సిన అవసరం లేదు, భవిష్యత్తు మనదే.

-మనం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేశాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజల కోసమే కొట్లాడదాం. -అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా మనం ప్రజల పక్షం.-దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

## ఆర్థిక సహాయం చేసిన మెచ్చా నాగేశ్వరరావు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 2



అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పుసుగూడెం గ్రామం లో ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందిన పద్దం వంశీ,పద్దం విష్ణు చిత్రపటాలకు పులమామలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయగా కుటుంభసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసీ నాయకులు సోయం వీరభద్రం మెచ్చా రాము తాటి ప్రదీప్ చంద్ర ములకలపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపుడి అప్పారావు బొర్రా సుధాకర్ ఉకే అశోక్ సొడే శ్రీను ఊకే సోమల మరియు కుర్సం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంఖ్య పెంచడం లక్ష్యం

## లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మొదటి ఆడ దూడ జననం...

## పరిశీలించిన జిల్లా అధికారి...

రాజపేట ఫిబ్రవరి 2 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

లింగ నిర్ధారిత వీర్యం ద్వారా వేగంగా పశుసంతతిని అభివృద్ధి చేసే కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో మొదటి ఆడ దూడ జన్మించింది. పశు వైద్యాధికారి చంద్రారెడ్డి వివరాలు చెప్పారు. గత సంవత్సరం మే నెలలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ద్వారా ప్రభుత్వపరంగా కృత్రిమ గర్భాధారణలో లింగ నిర్ధారిత వీర్యం పాడి రైతుల పాడి పశువులకు అందుబాటులోకి తెచ్చి శ్రద్ధ ఉన్న పాడి రైతుల పశు వులకు ఇప్పించడం జరిగిందన్నారు ప్రభుత్వం ద్వారా టీఎస్ యల్, డి ఎ డి ఎల్ డి ఏ ద్వారా సబ్సిడీ పై ఇట్టి వీర్యం అందుబాటులోకి తెచ్చి వాడి పశువుల సంఖ్యను వేగంగా అభివృద్ధి చేయుటకు సంకల్పించినట్లు చెప్పారు 475 రూపాయల బదులు 250 రూపాయలకు రైతులకు అందుబాటులో తెచ్చినట్లు చెప్పారు. టీఎస్ ఎల్డీఏ ద్వారా 4246 లింగ నిర్ధారిత వీర్యం డోసులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 874 డోసులు కృత్రిమ గర్భాధారణ ద్వారా ఇచ్చినట్లు ఇందులో 489 డోసులు యాదాద్రి జిల్లాలో ఇప్పించినట్లు చెప్పారు. జన్మించిన మొదటి దూడను పరిశీలించినట్లు తెలిపారు పాడి రైతులకు ప్రదర్శించినట్లు చెప్పారు రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి వీ. కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణ



అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ముఖ్య కార్యనిర్వాణాధికారి డాక్టర్ మంజువాణి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి భాస్కర్ కార్యక్రమాల్ని నిర్వహించారు. రైతులు మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్, ఉపేందర్, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, మెండు వెంకటరెడ్డి,గోపాలమిత్ర సూపర్వైజర్ భానుచందర్, గోపాలమిత్రలు బాలకిషన్, రామచందర్, శ్రీశైలం, మహేష్, పరశురాం, శ్రవణ్ సిబ్బంది ఉన్నారు.

# ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ //భీమదేవరపల్లి

శుక్రవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని అన్ని పాఠశాలల పదవ తరగతి చదువుతున్న

విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ను మోడల్ స్కూల్

ముల్కనూరు లో ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర )నిర్వహించారు.ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు మండలంలోని

ఎనిమిది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్

నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మ్యాథ్స్ మరియు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందించడం,పదో తరగతిలో మంచి జిపిఏ సాధించిన విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డ్స్ ఇవ్వడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బండి.కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ట్రస్టు ద్వారా చేస్తున్నటువంటి కార్యక్రమాలను అభినందించారు. అనంతరం సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మంచి ప్రతిభ కనబరిచిన మొదటి 5 మంది విద్యార్థులకు బహుమతులను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ ముల్కనూర్ ప్రిన్సిపాల్ కుమార్ చేతుల మీదుగా అందించారు. మొదటి బహుమతిగా ఏ స్పందన మోడల్

స్కూల్ ముల్కనూర్ కు 500 రూపాయల నగదు బహుమతి శంకర్ నారాయణ డిక్షనరీ మెమొంటో రెండవ బహుమతిగా బి శ్రీవల్లి

తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ స్కూల్ వంగర కు 200 రూపాయలునగదు శంకర్ నారాయణ డిక్షనరీ మెమొంటో మరో మూడు కన్సోలేషన్ ప్రైసులుగా జి సంజన మోడల్ స్కూల్ ముల్కనూర్ ఎండి రహీం జిల్లాపరిషత్ హై స్కూల్ నర్సింగాపూర్ కే ముఖేష్ జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్తపల్లి లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మేమొంటోలు అందజేశారు.ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపక బృందం వివిధ పాఠశాల నుంచివచ్చినటువంటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఆదివాసీల గుడిసెలను తొలగించడం హేయమైన చర్య



ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామరాజు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

భద్రాచలం పట్టణంలోని రాజుపేట శివారు ప్రాంతాల్లో గత రెండు సంవత్సరాలుగా గుడిసెలను వేసుకొని, గిరిజనులు స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. అటువంటి గుడిసెలను అర్ధరాత్రి సమయంలో ఆదివాసీలు నిద్రిస్తున్న సమయంలో అక్రమంగా కూల్చివేయడాన్ని హేయమైన చర్య అని ఇటువంటి చర్యలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు అన్నారు. భద్రాచలం పట్టణం అంతా ప్రభుత్వ భూములే అని అదే ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కొంతమంది గిరిజనేతరులు 1/70 చట్టానికి విరుద్ధంగా బహుళ అంతస్తులు నిర్మించుకుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని, ఆదివాసీల గుడిసెలను కూల్చిన విధంగానే గిరిజనేతరుల బహుళ అంతస్తులను కూడా కూల్చాలని ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి మండల అధ్యక్షులు కురసం. రవి, కారం. ఏసుబాబు, మిచ్చా. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కందర్ పల్లి అంగనవాడి టీచర్ ను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 2)



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కందర్ పల్లి గ్రామంలో గ్రామ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, కి కలెక్టర్ నుండి ఉత్తమ టీచర్ అవార్డు వచ్చిన సందర్భంగా గ్రామ పరిధిలో ఉన్న పార్టీల కార్యకర్తలు అభిమానులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.ఊరిలో తను చేసిన సేవలను ప్రభుత్వం ప్రతి స్టాత్మకంగా గుర్తించి తమకు ఈ అవార్డును అందించిందని చెప్పుకొచ్చారు కార్యక్రమంలో ఆమెతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శైట్కర్ సంజు పటేల్, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అభివృద్ధి సంస్థ (ఎఫ్ డీ సీ)ని రద్దు చేసి ఆ భూములను పేదలకు పంచాలి




అటవీ అభివృద్ధి పేరుతో వ్యాపారం చేస్తున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

రాజకీయ పార్టీలు,ప్రజా ప్రతినిధులు ఈ భూముల వ్యవహారంపై నోరు విప్పాలి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 2 అశ్వారావుపేట నియోజకవర్గం:

అశ్వరావుపేట మండలం లో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ టీఎస్ ఎఫ్ డీ సీ ని రద్దు చేసి ఆ భూములను పేదలకు పంచాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం మరియు అటవీ డివిజనల్ అధికారి ఆఫ్ డీ ఓ కు ఆదివాసీ జీవన విధానం ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పంచడం జరిగింది.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మరియు జర్నలిస్టు పి.క్రాంతి మాట్లాడుతూ.కొందరు తమకున్న పలుకుబడిని ఆసరా చేసుకొని చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకొని ఏజెన్సీ ప్రాంతంలోని అటవీ భూములను 1976 నుంచి అత్యంత కారుచౌకగా లీజుకు తీసుకొంటున్నారని ఆరోపించారు.కేవలం ఎకరం రూ.8 చొప్పున అటవీ శాఖ కు చెల్లిస్తూ అటవి అభివృద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నారని తెలిపారు.అశ్వారావుపే మండల పరిదిలో సుమారు 4949 ఎకరాల భూములను గత 48 సంవత్సరాలుగా ఫారెస్టు డెవలప్ మెంట్ కార్పోరేషన్ అనుభవిస్తుందన్నారు.ఈ భూముల్లో అటవీ అభివృద్ధి ఏమాత్రమూ జరగక పోగా ఆ భూముల్లో జమాయిల్,వెదురు వంటి వాణిజ్య పంటలను సాగుచేస్తూ భూసారాన్ని మొత్తం పీల్చిపిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా షెడ్యూల్ ప్రాంతాల్లో ఉంటూ 1/70,పెసా చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు.వీరి ఇన్నేళ్ళ వ్యాపారంలో ఏనాడూ ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి చూపింది లేదు.కనీసం విద్య,వైద్యం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయకుండా ఈ ప్రాంత వనరులు దోపిడీ చేస్తున్నారని అన్నారు.నిజానికి వీరు వ్యాపారంలో 10 శాతం ఈ ప్రాంతాల కోసం ఖర్చు చేసినా కోట్ల రూపాయల అభివృద్ధి జరిగి ఉండేదన్నారు.వీరి మూలంగా జీవ వైవిద్యం పూర్తిగా దెబ్బదింటున్నది.వన్య ప్రాణులు,పక్షులు నిలువ నీడలేక ప్రాణాలు కోల్పోతున్నాయి.భూమిలో ఉండే సహజ క్రిమికీటకాలు నశిస్తున్నాయి.దీని పర్యవసానం పర్యావరణ సమతూల్యత దెబ్బదిని ప్రకృతి వైపరిత్యాలు ఏర్పడుతున్నాయి.వీరి లాభాలకోసం వారు సాగుచేసే పంటలకు ఎరువులు పురుగు మందుల వాడకం కూడా చేస్తూ బంగారం లాంటి అటవీ భూములను సర్వనాశనం చేస్తున్నారు. ఇది సమాజానికి ఏమాత్రమూ మంచిది కాదన్నారు.ప్రభుత్వాలు,ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీలు ఈ భూముల వ్యవహారంపై నోరువిప్పాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి పేరుతో సాగుతున్న ఈ కార్పోరేటు వ్యాపారాన్ని తక్షణం నిలుపుచేసేలా చర్యలు తీసుకోవాలి కోరారు.కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు సోయం బాబూరావు,తాండ్ర బుచ్చిబాబు,కారం వెంకటేష్,ఈసం విజయ్ రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘన సన్మాన కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మరియు మాజీ ఉప సర్పంచ్ లకు శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గత ఐదేళ్లలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మరియు మాజీ ఉపసర్పంచ్ లు వారి సేవలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తు చేసారు.ఆరు గారంటీ లు అర్హులకే అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు.సన్మాన కార్యక్రమంలో సర్వల నర్సింగరాజు,సిద్దెంకి గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి నిర్మల శ్రీనివాస్ రెడ్డి,పెద్ద పహడ్ మాజీ సర్పంచ్ గుండా శ్రీలత శ్రీధర్ రెడ్డి,వడ్లకొండ మాజీ ఉప సర్పంచ్ గాజె అనిల్ ,సిద్ధెంకి మాజీ ఉప సర్పంచ్ సుంకరి ఉపేందర్ రెడ్డి, చౌడారం మాజీ ఉప సర్పంచ్ కాసర్ల నాగయ్య,గానుపహాడ్ మాజీ ఉప సర్పంచ్ రవీందర్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్వల నర్సింగరాజు,జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కిష్టస్వామి,6వ వార్డు కౌన్సిలర్ వంగాల కల్యాణి,ఎంపీటీసీ మెరుగు బాలరాజు,మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్య గౌడ్,గణిపాక మహేందర్, తుపాకుల రాములు,కట్ట కృష్ణ,పసరమడ్ల నాయకులు నారాయణ, కృష్ణ,శివ కృష్ణ,సిద్ధులు,లింగాల వెంకట్ రెడ్డి, మారబోయిన ప్రకాశ్,గాజుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద మాజీ సర్పంచ్ కి సన్మానం



(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 2)

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని సర్పంచ్ పదవీకాలం ముయ్యడంతో గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ శ్రీ రేఖ రాజు,మాజీ ఉప సర్పంచ్ నాగరాజు కు పంచాయతీ పాలకవర్గ సభ్యులకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మాజీసర్పంచ్ శ్రీరేఖ రాజు, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది హనుమంతరావు, వీరేశం, మహేష్, కృష్ణారెడ్డి గ్రామపంచాయతీమాజీ పాలకవర్గ సభ్యులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతిరెడ్డిగూడ గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి గా నియమితులైన ఎంపీడీఓ బాల్ రెడ్డి



ప్రజా గొంతుక :షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం,నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామ పంచాయతి గ ప్రత్యేక అధికారి గా నియమితులైన ఎంపీడీఓ బాల్ రెడ్డి, ఇంచార్జి సెక్రెటరీ గా మల్లికార్జున్ రెడ్డి గ్రామ పంచాయతి బాధ్యతలు తీసుకోవడంతో గ్రామస్తులు ఆనందోత్సవంలో అధికారులను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దేపల్లి శంకరయ్య,జంగా నర్సింహా, ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,డైరెక్టర్ రామస్వామి,మెక్కొండ యాదయ్య, క్రిష్ణయ్య,నర్సింగ్ యాదవ్,తుమ్మల నర్సింలు, ఏంబడి శంకరయ్య, జంగయ్య, రాఘువేందర్,ప్రేమ్ పవన్ తదితరులు పాల్గొనిఅధికారులకు అభినందనలు తెలిపారు.

## గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు

– తాజా మాజీ సర్పంచ్ వి.చత్రు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తమ గ్రామ అభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి, ఓటు వేసి గెలిపించిన వట్టవర్లపల్లి గ్రామ ప్రజలకు తాజా మాజీ సర్పంచ్ వి.చత్రు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లామని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఐదు సంవత్సరాల క్రితం మీరందరూ అవకాశం ఇచ్చి నన్ను సర్పంచిగా ఎన్నుకున్నారు.మీ విశ్వాసానికి సాధ్యమైనంత వరకు వమ్ము చేయకుండా గ్రామ సమస్యలపై మీ అందరి సహకారంతో మన గ్రామానికీ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

శనివారం 3 ఫిబ్రవరి 2024

# కెపాసిటర్లు రైతులకు ఉచితంగా పంపిణీ..!

## రైతుల పట్ల తన సామాజిక దృక్పథం చాటుకుంటున్న చల్లా శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం

కెపాసిటర్లు రైతులకు ఉచితంగా అందించడం సంతోషించవలసిన విషయమని సామాజికవేత్త చల్ల శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి అభినందించారు.

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ము, సీసీ కెమెరాల ఓపెనింగ్ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపాసిటర్ల పంపిణీ ని ప్రారంభించారు. బాండి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు, జనగామ జిల్లా రారైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి

15 లక్షల విలువగల కెపాసిటర్లు రైతులకు ఉచితంగా అందించి రైతుల పట్ల తనకున్న దృక్పథాని చాటుకున్నారు.గతంలో 15 లక్షల విలువగల కెపాసిటర్ ఇప్పుడు 15 లక్షల విలువగల కెపాసిటర్లు రైతులకు ఉచితంగా 30 లక్షల విలువగల కెపాసిటర్లు అందించారు.

నాగిరెడ్డిపల్లి 350 ,పడమటి కేశవపూర్ 530, లింగంపల్లి 350 మున్నాన్పల్లి 300 ,సాల్వాపూర్ 300 ,చిన్నరామచర్ల 100,కేసిరెడ్డిపల్లి 200 ,కొడవటూర్ 400, కట్కూర్ 400,2930 కెపాసిటర్లను గ్రామాలకు రైతులకు విద్యుత్ అధికారుల చేత అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధ్యుత్ పొదుపు, కెపాసిటర్ల బిగించడం వల్ల

మోటార్లు కాలిపోకుండ చాలా కాలం పని చేస్తాయి.ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండ జీవితకాలం పెరుగుతుంది.మంచి ఓల్టేజి వస్తుంది.మోటర్లు తక్కువ కరెంటు



తీసుకుంటుంది.కేబుల్ జీవిత కాలం పెరుగుతుంది.ఓల్టేజి బాగుండుటచే మోటర్లు నీరు ఎక్కువగా తీసుకుంటుంది.స్టార్టర్ జీవిత కాలం పెరుగుతుంది.సర్వీస్ వైర్ జీవిత కాలం పెరుగుతుంది.రైతులకు కరెంటు సంబందించిన పెట్టుబడులు తగ్గుతాయి, నిరంతరం విధ్యుత్కు దోహదపడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ సర్పంచులు భవాని శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వేసవి కాలంలో గ్రామాలలో నీటి కొరత లేకుండా చూడాలి



-ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి

పెద్ద వంగర ఫిబ్రవరి 2(ప్రజా గొంతుక )

పెద్ద వంగర మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా నియమించబడిన గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగినది. రాబోయే వేసవి కాలంలో గ్రామపంచాయతీలలో నీటి కొరత లేకుండా చూడాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులను కోరడం జరిగినది.అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరడం జరిగినది. ఈ సమావేశంలో తహసిల్దార్ మహేందర్,మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ,ఏఈపిఆర్ దయాకర్,మిషన్ భగీరథ ఏఈ యాకుబ్ పాషా,ఇరిగేషన్ ఏయి స్వాతి,లక్ష్మి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విజయకుమార్ ,కళాధర్,శేషవల్లి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల మాజీ సర్పంచ్ లకు సన్మానం



బీఆర్ఎస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి

ప్రజా గొంతుక :షాద్ నగర్

నందిగామ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి శాలువా, పులమలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ లు జిల్లెల వెంకట్ రెడ్డి, రమేష్ గౌడ్, గోవింద్ అశోక్ కుమార్,జె ట్ట కుమార్, జె, కె,నర్సింలు, రాజు నాయక్, స్వామి, రాజనీతి వీరేందర్ గౌడ్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టి పి టి ఎఫ్ ద్వితీయ మహాసభలను విజయవంతం చేయండి

### -జిల్లా అధ్యక్షులు బి. రాజు




ప్రజాగొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: ఈనెల 11, 12వ తేదీల్లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం లో నిర్వహించే రాష్ట్రస్థాయి ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులను కలుసుకొని సమావేశాలకు ఆహ్వానిస్తూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుటారి రాజు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో 26076 పాఠశాలలు ఉండగా, 6678 సింగిల్ టీచర్ బడులు, ఏడు వేల బడులలో ఐదు తరగతులకు గాను ఒకటే గది ఉన్నదని, ఉపాధ్యాయులు సరిపడా లేక పర్యవేక్షణ అధికారులు లేక విద్యారంగం నష్టపోతున్నదని, రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది బాల బాలికలకు రాజ్యాంగం ప్రకారం ఎలాంటి వివక్షతకు తావు ఇవ్వకుండా సమానమైన, నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.మొదటిరోజు ఆరంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, ప్రొ.జగ్ మోహన్ సింగ్, ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ విశిష్ట అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి సీతక్క ప్రొ.జి.హరగోపాల్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ విద్యాశాఖ కమిషనర్ ఏ. శ్రీదేవసేన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, వి.మనోహర్రాజు, ఎం.రవీందర్, టి.రమేష్, బి.సంధ్య, విమలక్క, వక్తలుగా బుర్ర రమేష్, ప్రొ.కోదండరాం, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య లు హాజరవుతారని, రెండవ రోజు వక్తలుగా ఏ.నరసింహారెడ్డి, ప్రొ. కాసిం, చందనా చక్రవర్తి, ఎన్.వేణుగోపాల్, పి.ప్రసాద్, వై.అశోక్ కుమార్, తదితరులు హాజరవుతారని తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని బుటారి రాజు కోరారు. కేజీబీవీ దుమ్ముగూడెం నందు రాష్ట్ర మహాసభల బ్యానర్లు వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి బి రవి మండల కార్యదర్శులు ఎల్ భాస్కర్ ,జె బద్రు మరియు కేజీబీవీ ఎస్ ఓ, పీజీసీఆర్టీలు, సి ఆర్ టి లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమే ధ్యేయంగా గ్రామాలలో అభివృద్ధి



దేవరకద్ర /కౌకుంట్ల ప్రజా గొంతుక:వికె

సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ ఉంటుందని ప్రజాసేవకు విరమణ ఉండదని ప్రత్యేక అధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పాలకవర్గ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ సేవలందించారన్నారు. ప్రజా సంక్షేమే ధ్యేయంగా గ్రామాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసంక్షేమాన్ని అందించారని సూచించారు. ప్రజల కోసం పాటుపడిన నాయకులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులకు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఎంపిటిసి కిష్టన్న గ్రామ పెద్దలు యువకులు మహిళలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బిచ్కుంద గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తాసిల్దార్ సురేష్



(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 2)

కామారెడ్డి జిల్లా బిచ్కుంద గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా సురేష్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బిచ్కుంద తాసిల్దార్ సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బిచ్కుంద గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ రేఖరాజు, పాలకవర్గ సభ్యుల పదవి కాలం ముగియడంతో మండలంలోని ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారులను నియమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్, హాజీ బాల్రాజ్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు, మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, సీనియర్ నాయకులు పోలేని ముత్యాలు, యువజన మండల అధ్యక్షులు కుప్పా పృథ్వి, ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య, కురుమల్ రెడ్డి , సర్పంచులు పోలే రామచంద్రం, వి.నాగరాజ్ నాయక్, సైదిరెడ్డి, మురళి చారి, మేకల నాగిరెడ్డి, చాడ చక్రవర్తి, బాల్ రెడ్డి, యాదయ్య, మారుపాక నరేందర్, తరి వెంకటయ్య, మల్లేశం, బొంగరాల శ్రీను, అయితగోనికృష్ణ గౌడ్, రేపాక పుల్లయ్య, పోలేని చక్రవర్తి, షేక్ సయ్యద్, బద్రి యాదయ్య, పూల సహదేవ్, షేక్ ఇస్మాయిల్, వెలుగు నవీన్, పోలేని నరసింహ, గుండ్ల నాగరాజ్, అంజన్ రావు, తరి యాదయ్య,వెంకటయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందున కాపాడాలని చౌటుప్పల్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభించడం జరిగింది.జర్నలిజాన్నే నమ్ముకొనివున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎర్రసాని సతీష్ యాదవ్(సూర్య) పిసాటి నాగరాజు రెడ్డి ( ఆంధ్రజ్యోతి)సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (వార్త) తంబరేణి రవీందర్ (సాక్షి టివి) బోదుల నరేష్( న్యూస్ 360) తోర్పునూరి సాయిలు గౌడ్( బి అర్ కే) కొండమడుగు శ్రావణ్ కుమార్ (సమర శంఖం) శ్యామల లింగస్వామి(నగర నిజం) వల్లపు కృష్ణ( నినాదం) కత్తుల రవి(మెట్రో ఉదయం) ఆరుట్ల లింగుస్వామి ( వార్త మిర్రర్) బొమ్మ మల్లేశ్ ( ప్రజా జ్యోతి) ఊదరి శంకర్( క్రైమ్ మిర్రర్) వరికుప్పల తోనేశ్వర్ ( ప్రజా జాగృతి) కరంటోతు లింగ నాయక్( నవ తెలంగాణ) మంచికంటి రమేశ్ గుప్తా( సత్య న్యూస్) కనకమోని శ్రీనివాస్ ( సివిఆర్) తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ఎయిర్టెల్ టవర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



శాశ్వత ప్రతిపాదికన మూడు టవర్స్ ప్రారంభం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: తాడ్వాయి మండలం మేడారంలో శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటుచేసిన మూడు ఎయిర్టెల్ టవర్స్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇండస్ టవర్స్ సీఈవో దిలీప్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం ప్రాంతంలోశాశ్వత ప్రతిపాదికన నిరంతరం ఎయిర్టెల్ సేవలు అందించడం కోసం మేడారం , ప్రాజెక్ట్ నగర్ , ఏలుబాక ప్రాంతాలలో మూడు టవర్స్ నిర్మించడం జరిగిందని నిరంతరం భక్తులకు ఎయిర్టెల్ తమ సేవలను అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. కంపెనీ సీఈవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన మూడు ఎయిర్టెల్ టవర్స్ ప్రారంభించడం జరిగిందని వీటితో పాటు జాతర సమయంలో 12 తాత్కాలిక ఎయిర్టెల్ టవర్స్ ద్వారా భక్తులకు తమ సేవలను అందిస్తామని ఇప్పటికే ఐదు టవర్స్ ద్వారా సేవ అందించడం జరుగుతుందని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ హరిత హెూటల్ మరమ్మతు పనులను , ఊరటం నుంచి కాల్వపల్లి బైపాస్ రహదారి, కొంగల మడుగు నుంచి చింతల్ క్రాస్ రహదారి పనులను పరిశీలించారు. పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, స్థానిక ఎమ్మార్వో రవీందర్ , ఏరియా మేనేజర్ రమేష్ బాబు, సుగుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లాఎమ్మెల్సీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్

నాగార్జునసాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గంత్రిపురారం మండలం,బెజ్జికల్ గ్రామ వాస్తవ్యులుత్రిపురారం పి.ఏ.సి.యస్ డైరెక్టర్ మెరుగు నాగేందర్ యొక్క మాతృ మూర్తి మెరుగు లక్ష్మమ్మ ఈరోజు అనారోగ్యంతో మరణించటం జరిగింది.వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిమెరుగు లక్ష్మమ్మ మృతి పట్ల శాసన మండలి సభ్యులు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్సీతోపాటు

బండారు ప్రసాద్,ఇంజం రాంరెడ్డి, జనాకిరాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.